


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# వైఎస్ఆర్ కడప

శుక్రవారం 01 ఆగస్టు 2025

పేజీలు - 09


## నైపుణ్య యువతకు....
# పుట్టినిల్లు రాయలసీమ...!
### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, మేజర్‌న్యూస్** :కడప, జూలై 31 : రాయాలసీమ అంటే ఫ్యాక్షన్ కు పుట్టినిల్లు కాదని, రాయలసీమ అంటే.. నైపుణ్య విలువలకు, పట్టుదల గల యువతకు పుట్టినిల్లు అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రశంశించారు. గురువారం రాత్రి కడప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో.. రాయల్స్ ఆఫ్ రాయలసీమ క్రికెట్ టీమ్ లోగో లాంచింగ్ కార్యక్రమానికి జిల్లా. కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ముఖ్య అతిథిగా హాజరరై.. ఆయన చేతుల మీదుగా లోగోను, థీమ్ సాంగ్ వీడియోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగస్టు 8 నుండి 23వ తేదీ వరకు విశాఖలో జరిగే ఏపీఎల్ క్రికెట్ మ్యాచ్ లో పాల్గొనే.. రాయలసీమ క్రికెట్ టీమ్ కు సంబంధించి రాయల్స్ ఆఫ్ రాయలసీమ అనే పేరుతో.. అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఫ్రాంచీస్ ప్రాతినిత్యం వహిస్తోందన్నారు. నలుగురు ఐపీఎల్ క్రీడలకు ఎంపికైన నలుగురు క్రీడాకారులతో కలిసి ఒక టీమ్ ఈ రోజు ఒక రాష్ట్ర స్థాయి మ్యాచ్ లో పాల్గొంటున్న అందుకు అభినందనీయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అత్యంత ప్రధాన్యతనునిస్తూ.. క్రీడాలకు అత్యంత ప్రాధాన్యతను ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దెందుకు ఇలాంటి క్రికెట్ స్టేడియాలను, క్రీడా పాఠశాలలను అభివృద్ధి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా కలెక్టర్ తోపాటు.. అక్షర ఎంటర్ప్రైస్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ సంస్థ ఫౌండర్ శ్రీధర్, కో. చైర్మన్ రాజారెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ఆంధ్ర క్రికెట్ అసోసియోషన్ కడప స్టేడియం చైర్మన్ శ్రావణ్ రాజ్ రెడ్డి, కెఎస్ఆర్ఎం విద్య సంస్థల చైర్మన్ చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), కోచ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ వంటశాలను తనిఖీ చేసిన
# కమిషనర్

వార్త 8వ పేజీలో



## జడ్పీటిసి ఉపఎన్నికలలో...
# పోటి చేసేందుకు సిద్ధం



2లో

అధిష్టానం ఆలోచనలకు అనుగుణంగా అడుగులు వేస్తాం

పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

# నేడు సీఎం బాబు రాక!





- జమ్మలమడుగు మండలం గూడెంచెరువులో సామాజిక పింఛన్ల పంపిణీ
- ప్రజావేదిక కార్యక్రమానికి హాజరు
- నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో స్థానిక టీడీపీ నేతలతో భేటీ
- గండికోటలో రూ.78 కోట్లతో సాస్కీ పథకానికి శంకుస్థాపన
- స్టేక్ హెూల్డర్స్, ప్రాజెక్టు డెవలపర్లతో ప్రత్యేక సమావేశం
- ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా అధికార యంత్రాంగం..
- స్వయంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఆగస్టు 1న జిల్లాకు రానున్నారు. జమ్మలమడుగు మండలంలోని గూడెంచెరువులో పింఛన్లను పంపిణీ చేయనున్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో సాస్కీ పథకం కింద రూ.78 కోట్లతో చేపట్టనున్న ప్రతిష్ఠాత్మక గండికోట పర్యాటక ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తారు. ఈమేరకు సీఎం పర్యటన ఖరారైందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గురువారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఒక్కరోజు పర్యటన వివరాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా.. గూడెంచెరువు గ్రామంలో లబ్దిదారు గృహానికి వెళ్ళి సామాజిక పింఛన్ల పంపిణీ, ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారు. తదనంతరం నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో స్థానిక నేతలతో భేటీ అవుతారు. అనంతరం గండికోటలో పలు అభివృద్ధి, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు.

మిగతా 2పేజీలో



## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన
# ఇంఛార్జి మంత్రి సవిత

లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశాలు

5లో

## చెత్త పన్ను అవినీతిపై
# విచారణ చేపట్టండి



8లో

## వైసిపి జడ్పీటిసి అభ్యర్థిగా నామినేషన్ వేసిన
# హేమంత్ రెడ్డి



8లో

# జడ్పీటిసి ఉప ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధం

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గంలో జరిగే జడ్పీటిసి ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు టిడిపి సిద్ధంగా ఉన్నదని, అధిష్ఠానం ఆలోచనలకు అనుగుణంగా స్థానిక పరిస్థితులను సమన్వయ పరచుకొని ముందడుగు వేస్తామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు కడప జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డితో పులివెందులలోని స్థానిక టిడిపి కార్యాలయంలో జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి సుదీర్ఘ చర్చల అనంతరం ఆయన పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ దాదాపు రెండు సంవత్సరాల క్రితం జడ్పీటిసి మరణం కారణంగా ఏర్పడినటువంటి స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం కాగా ఆ స్థానానికి సంబంధించి పోటీకి ఎంతటి రిస్క్ తీసుకోవడానికి వెనకాడబోమని రాజశేఖర్ రెడ్డి హయాం లోని మా గ్రామంలో ఎన్నికలకు వెళ్లి సర్పంచిగా గెలిచిన సందర్భాలు ఉన్నాయని పార్టీ ఆదేశిస్తే తమ కుటుంబ సభ్యులను బరిలో దించేందుకు సిద్ధంగా ఉన్నామని, అయినప్పటికీ పార్టీ ఆదేశాల ప్రకారం మరియు పులివెందుల మండల టిడిపి నాయకులు శ్రేణుల అభిప్రాయాలను పరిగణ లోనికి తీసుకొని అభ్యర్థిని నిలిపి విజయాన్ని అందుకునేందుకు అందరి ఆలోచనలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల టిడిపి శ్రేణులు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి అడ్డాగా మారిన కడప నియోజకవర్గం

**తెలుగుదేశం నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కంట ఆనంద్‌బాబు**



కడప, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎమ్మెల్యే మాధవి రెడ్డి సారధ్యంలో కడప నియోజకవర్గం అడ్డాగా మారిందని తెలుగుదేశం నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కంట ఆనంద్ బాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే శాశ్వత అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు పరిచిన ఘనత కడప ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కే దక్కుతుందని వారు అన్నారు.

## విద్యా శాఖకు వన్నెతెచ్చిన లీలమ్మ

**పదవి విరమణ చెందిన ఎంఈఓకు సన్మానం..**



**వల్లూరు మేజర్‌న్యూస్ :** విద్యా ప్రమాణాలను పెంచడంలో వల్లూరు మండల విద్యాశాఖ అధికారి-1 లీలమ్మ సేవలు మరువ రానివని గురువారం పదవి విరమణ సందర్భంగా ఆమెకు ఘన సన్మానం నిర్వహించారు, మండల విద్యాశాఖ కార్యాలయంలో లీలమ్మ పదవి విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, మండలంలోని ఉపాధ్యాయ బృందం ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనదని మండల విద్య శాఖ అధికారి లీలమ్మ విద్య అభివృద్ధికి మంచి సేవలందించారని ప్రశంసించారు, ఉద్యోగరీత్యా పదవి విరమణ సహజమేనని లీలమ్మ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు, మెమెంటోతో పాటు పూల మాలలు శాలవలతో ఘన సన్మానం జరిపారు, అనంతరం ఇంచార్జి మండల విద్యాశాఖ అధికారి-1 ఎస్ నాగరత్న బాధ్యతలు చేపట్టారు, అందర్నీ పరిచయం చేసిన ఎంఈఓ 2 విజయరెడ్డి ఆయురారోగ్యాలతో మీరు మంచిగా ఉండాలని ఎంఈఓ 1 ను కోరారు,

# నేడు సీఎం చంద్రబాబు రాక!

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ఉండవల్లిలోని నివాసం నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి విజయవాడ ఎయిర్ పోర్టుకు 10:55 గంటలకు చేరుకొని, అక్కడి నుండి 11.00 గంలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి కడప విమానాశ్రయానికి 11.45 గంటలకు చేరుకుంటారు. 11.55 గంలకు హెలి కాప్టర్‌లో బయల్దేరి.. మధ్యాహ్నం 12.15 కు జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. ఆయనకు అక్కడ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వాగతం పలికిన తర్వాత అక్కడి నుంచి రోడ్డు మార్గాన 12.25 గంలకు గూడెంచెరువుకు చేరుకుంటారు. 12.45 వరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందిస్తారు. 12.50 గంలకు గూడెంచెరువులోని ప్రజావేదిక వద్దకు చేరుకుంటారు. 2 గంటల వరకు ఆ కార్యక్రమంలో పాల్గొంటారు. 2 నుంచి 2.30 వరకు విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం 2.30కి బయల్దేరి 2.35కు నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాల్ చేరుకొని 3.35 వరకు అక్కడి స్థానిక కేడర్ నేతలతో సమావేశం అవుతారు. తిరిగి జమ్మలమడుగు హెలిపాడ్ వద్దకు 3.40కి చేరుకొని అక్కడి నుండి 3.45కు హెలికాప్టరులో బయల్దేరి 3.55 గంటలకు గండికోట హెలిపాడ్ వద్దకు చేరుకుంటారు. 4 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి 4.05 గంటలకి గండికోట వద్దకు చేరుకుంటారు.

**రూ.78 కోట్లతో గండికోటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

కేంద్రప్రభుత్వ సహకారంతో సాస్కీ పథకం కింద రూ.78 కోట్లతో చేపట్టనున్న ప్రతిష్ఠాత్మక గండికోట పర్యాటక ప్రాజెక్టుకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేస్తారని మంత్రి కందుల దుర్గేశ్ ఇప్పటికే ప్రకటించారు. అదేవిధంగా ఒబెరాయ్ హోటల్, జార్జ్ వ్యూ పాయింట్, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం సాయంత్రం 4:35 గంటల నుండి 5:25 గంటల వరకు జెకె రిసార్ట్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన స్టేక్ హోల్డర్స్, ప్రాజెక్టు డెవలపర్లతో సమావేశం నిర్వహిస్తారు. 5.30 గంటలకు గండికోటలో బయల్దేరి 5.50కి కడప విమానాశ్రయం చేరుకుంటారు. 6 గంటలకు కడప నుంచి బయలుదేరి 6:40కి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకునీ.. రాత్రి 7.10 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

**సీఎం పర్యటనకు ఏర్పాట్లు పూర్తి..**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కరోజు పర్యటన నిమిత్తం జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. గూడెంచెరువులోని ప్రజావేదిక సిద్ధం చేశారు. సామాజిక పెన్షన్ల పంపిణీకి ఏర్పాటు చేశారు. నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాల్‌లో స్థానిక నేతలతో సమావేశం అవుతారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం గండికోటను సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. హెలిప్యాడ్ స్థలాన్ని, గండికోట గార్జ్, వ్యూ పాయింట్, కోట పరిసరాలను, టూరిస్ట్ గ్లాంప్ ను పరిశీలించి.. అడ్వెంచర్ స్పోర్ట్స్, టెంట్స్ నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. అదేవిధంగా స్టేక్ హోల్డర్స్, టూరిజం డెవలపర్స్ తో సీఎం సమావేశం కానున్న మీటింగ్ హాలు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మల మడుగు, పులివెందుల ఆర్డీవోలు సాయిశ్రీ, చిన్నయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, పర్యాటక శాఖ, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్, పోలీస్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సవిత..**

ఆగస్టు 1న శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ్మలమడుగు పర్యటనలో భాగంగా ముందస్తు ఏర్పాట్ల ను గురువారం సాయంత్రం జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఎస్.సవిత పరిశీలించారు. జమ్మలమడుగు మండలం గూడెంచెరువు వద్ద ప్రజా వేదికలో జరుగుతున్న ఏర్పాటులను.. సభాస్థలి వద్ద ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా ఇన్చార్జి మంత్రితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనల సలహాదారు పెందుర్తి వెంకటేష్,కమలా పురం శాసన సభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి,నాయకులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డి, భూపేష్ రెడ్డి, కడప బద్వేల్ ఆర్డీఓలు జాన్ ఎర్విన్, చంద్ర మోహన్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శిశువు ఆరోగ్యమైన పెరుగుదలకు తల్లి పాలే మూలం

## నేటి నుంచి తల్లి పాల వారోత్సవాలు

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** శిశువు ఆరోగ్యమైన పెరుగుదల, అభివృద్ధికి తల్లిపాలు చాలా ముఖ్య మైనవి. ఇది తల్లికి ఒక అద్భుతమైన అనుభవం. ఈ ప్రాముఖ్యతను తెలుపుతూ.. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ నిర్వహిస్తున్నారు. మరి ఈ సంవత్సరం థీమ్ ఏంటి అనే విషయాలు గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



**నిర్వహణ లక్ష్యం**

హెల్తీగా ఉండేందుకు.. తల్లి పాల వల్ల పిల్లలకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ.. క్రమం తప్పకుండా పిల్లలకు తల్లిపాలు ఇవ్వడాన్ని ప్రోత్సాహిస్తూ.. ప్రతి సంవత్సరం ప్రపంచ తల్లిపాల వారోత్సవం నిర్వహిస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు, మహిళలు, సమాజ మద్దతు, జీవావరణ శాస్త్రం, ఆర్థిక వ్యవస్థ, సైన్స్, విద్య, మానవ హక్కులతో సహా వార్షిక థీమ్ లతో వరల్డ్ బెస్ట్ ఫీడింగ్ వీక్ 1992లో ప్రారంభమైంది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో ఒక వారం పాటు దీనిని నిర్వహిస్తున్నారు. ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ వేడుకలు బ్రెస్ట్ ఫీడింగ్ కమ్యూనిటీని ఏకం చేయడానికి, తల్లి పాలివ్వడానికి ప్రజల మద్దతును పెంచడానికి ఉపయోగపడతాయి. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే వీరి లక్ష్యం. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అందించిన నివేదిక ప్రకారం.. ముగ్గురు పిల్లల్లో ఇద్దరికి తల్లిపాలు లేవు. అందువల్ల ఈ రోజును గుర్తించడం మరింత కీలకమైనది. పుట్టిన తర్వాత 6 నెలల వరకు తల్లులు తమ పిల్లలకు తల్లిపాలు ఇవ్వాలని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సిఫార్సు చేస్తుంది. తల్లి పాలలోని ప్రతిరోధకాలు సూక్ష్మక్రిములు, వైరస్లకు వ్యతిరేకంగా శిశువు రక్షణకు సహాయపడతాయి.

**తల్లిపాలతో పిల్లలకు కలిగే లాభాలు**

ఆరు నెలల పాటు తల్లిపాలు తాగిన శిశువుల్లో చెవి ఇన్ఫెక్షన్లు, శ్వాసకోశ పరిస్థితులు లేదా అతిసారం వచ్చే అవకాశాలు శూన్యం. తల్లిపాలు తాగే పిల్లలకు ఆస్తమా లేదా అలెర్జీలు వచ్చే ప్రమాదం తక్కువ.

**ఈ సంవత్సరం థీమ్**

ప్రతి సంవత్సరం ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీకు సూచించడానికి కొత్త థీమ్, నినాదాన్ని రూపొందిస్తున్నారు. ఈ థీమ్ తల్లి పాలివ్వడంలో ఒక నిర్దిష్ట అంశాన్ని నొక్కి చెప్పడం, అవగాహన కల్పిస్తుంది. ఈ సంవత్సరం థీమ్ తల్లిపాలు ఇవ్వడానికి మద్దతు ఇవ్వడం, స్థిరమైన మద్దతు వ్యవస్థలను సృష్టించడం" అని, ఇది తల్లిపాలు ఇవ్వడానికి అవసరమైన మద్దతు వ్యవస్థలను బలోపేతం చేయడంపై దృష్టి పెడుతుంది.

## ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం తృటిలో తప్పిన ప్రమాదం



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** కడప ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో స్కూటర్ పార్కింగ్ ఎదురుగా నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో కార్పొరేషన్ పెంచిన ఎడారి చెట్లు ఉన్నఫలంగా కొమ్మలు విరిగి స్కూటర్ల మీద పడి డ్యామేజ్ అయ్యాయి ఈ చెట్లు ఏటవాలుగా చాలా రోజుల నుంచి ఒక ప్రక్కకు వంగి ఉన్నా కూడా ఆర్టీసీ ఉన్నతాధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోలేదు. ఈరోజు పక్కకు వంగి ఉన్న చెట్లు వాటికి అంతటికి అవే పడి చెట్ల కింద పెట్టిన స్కూటర్లు తీవ్ర నష్టం వాటిల్లింది. చెట్ల కింద సేదతీరుతున్న ప్రయాణికులు టీ తాగేందుకు వచ్చిన ప్రజలు ఇక్కడ ఏమి జరిగిందో కాసేపు భయానకర వాతావరణ పరిస్థితి నెలకొని ఉన్నది. ఈ విషయమై అక్కడ ఉన్న ఆర్టీసీ రిటైర్డ్ అధికారులు టీ స్టాల్ నడుపుతున్న వాళ్లు ఈ చెట్లు వంగి ఉన్నాయి ప్రమాదం జరుగుతుందని ఆర్టీసీ అధికారులకు తెలిపిన కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం వల్లనే ఇది జరిగిందని అక్కడ ఉన్న ప్రయాణికులు ప్రజలు చర్చించుకుంటున్నారు.ఏదేమైనా ప్రాణ నష్టం జరగలేదని దెబ్బలు తగలలేదని చెట్లు పడే సమయంలో కొంతమంది భయంతో బయటకు పరిగెత్తడంతో చెట్ల కింద ఉన్న ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు ఇప్పటికైనా అక్కడ ఉన్న ఇంకా కొన్ని చెట్లు ఎప్పుడు పడిపోతాయి అని ప్రజలు భయాందోళన గురవుతున్నారు. ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి ఎండిపోయిన చెట్లను ఏటవాలుగా ఉన్న చెట్లను తక్షణమే తొలగించాలని అక్కడ ఉన్న ప్రయాణికులు ప్రజలు చర్చించుకుంటున్నారు.

## కేంద్ర కారాగారాన్ని పరిశీలించిన సివిల్ జడ్జి




**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, ఎస్.బాబా ఫక్రుద్దీన్ కడపపురుషుల కేంద్రకారాగారము మరియు ప్రత్యేక మహిళ కేంద్ర కారాగారము లను గురువారం పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా జైలు పరిసరాలను, వసతి గదులను, వంటగదిని, టాయిలెట్స్ లను, రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగినది. జైల్లో ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను ఖైదీలకు తెలియజేశారు, జైలు లోపల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, గురించి ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి వారికి తెలిపారు జైల్లోపల శిక్ష అనుభవిస్తున్న వారికి న్యాయపరమైన సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో "పురుషుల కేంద్రకారాగారము, మహిళ కేంద్ర కారాగారము సూపరింటెండెంట్ లు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## పోస్టర్లు విడుదల చేసిన పర్యాటక శాఖ మంత్రి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ని జనసేన సీనియర్ నేత డా.దాసరి రవి శంకర్ కలిశారు. గురువారం కడపకు విచ్చేసిన మంత్రిని కలిసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రితో రవిశంకర్ మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. అలాగే చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వేడుకలకు సంబంధించిన పలు సేవా కార్యక్రమాల పోస్టర్లను మంత్రిచే విడుదల చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తాటంశెట్టి నాగేంద్ర, అతికారి కృష్ణ, రమణ, మైదుకూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ లక్ష్మి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## డీ.కే.టీ భూములకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

### సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ డిమాండ్



**కలసపాడు, మేజర్‌న్యూస్:** బద్వేలు రెవెన్యూ డివిజన్ పరిధిలో పేద దళిత ఎస్.సి. ఎస్.టీ. కులాలకు సంబంధించిన భూములు ప్రభుత్వం అత్యధికంగా డీకేటి మాత్రమే భూములు మాత్రమే కలిగి ఉన్నారని అలాంటి పేద కులాల వారికి ప్రభుత్వం ఇచ్చే రాయితీలు పొందే అర్హతలు కోరుతున్నారని సిపిఐ కలసపాడు మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన పత్రికల ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఅన్ని వర్గాల ప్రజలకు భూములు కలిగిన వారికే ఉన్నాయని వెంటనే ఎస్సీ ఎస్టీ కులాల వారికి ప్రభుత్వం ఇచ్చే డికెట్ భూమి తప్ప మరో మార్గం లేదని స్థానిక ప్రజలు కోరుతున్నారు. వారికి ఉండే డి.కే.టీ. భూములున్నాయని వెంటనే ఇన్సూరెన్స్, ప్రభుత్వ రాయితీలను కల్పించి ఆదుకోవాలని. దళితుల పట్ల ప్రభుత్వం ఎంతో ఆసక్తితో అభిమానంతో డీకేటీ భూములు పంపిణీ చేసి చేతులు దులుపుకోవడం బాధాకరమైన విషయమని కనీసం భూములలో పంటలు సాగు చేసుకోవడానికి పనికిరానివి ఇచ్చి పేదలకు ఏదో ప్రభుత్వ ఆస్తినంత సమకూర్చినట్లు గొప్పలు చెప్పుకునే రాజకీయ నాయకుల కనుసనలలో పేద దళితుల కుటుంబాల్లో ఆందోళన రేకెత్తించడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం దృక్పథంతో పేద ఎస్సీ ఎస్టీ మైనార్టీల డీకేటి భూములకు ఇన్సూరెన్స్ కల్పించి పేద బడుగు వర్గాల ప్రజల శ్రేయస్సు దృష్ట్యా వెంటనే పై అధికారుల స్పందించి డికేటి భూములకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వారు కోరారు.

## ఐటిఐలో షార్ట్ టర్మ్ కోర్సులలో చేరుటకు ఆగష్టు 04 తుదిగడువు

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప ప్రభుత్వ డి.యల్.టి.సి/ ఐ.టి.ఐ. నందు షార్ట్ టర్మ్ కోర్సులకు (3నెలలు) అడ్మిషన్స్ కోసము నేరుగా ఐటిఐ కార్యాలయం నందు సంప్రదించవచ్చును. కావున పదవ తరగతి ఫెయిల్, పదవ పాస్, ఇంటర్ ఫెయిల్ లేక పాస్ మరియు డ్రాప్ అవుట్ విద్యార్థిని, విద్యార్థులు ఈ కోర్సులలో చేరవచ్చును. ఎలాంటి ఫీజులు కట్టవలసిన అవసరము లేదు. ఎలక్ట్రిషియన్, సోలార్ ప్లాంట్ టెక్నిషియన్ కోర్సులలో శిక్షణ ఇవ్వబడును. కావున ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు తమ అన్ని సర్టిఫికేట్లు, ఒక ఫోటో, ఆధార్ కార్డు తీసుకోని నేరుగా ఐ.టి.ఐ. సర్కిల్ లోని ప్రభుత్వ డి.యల్.టి.సి/ ఐ.టి.ఐ. కార్యాలయము నందుగల స్కిల్ డెవెలప్మెంట్ వారిని సంప్రదించవచ్చును. ఇతర వివరములకు 9000366621 నంబరును సంప్రదించవచ్చును.

## లింగాల విద్యాశాఖ అధికారిగా ఎంఈఓ-1 విశ్వనాథ రెడ్డి బాధ్యతలు



**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ -1 బాధ్యతలు స్వీకరించిన సి.విశ్వనాథరెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ లింగాల మండలంలో బాధ్యతలు చేపట్టినందుకు చాలా సంతోషంగా ఉన్నది లింగాల మండలంలో ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. అలాగే విద్యార్థిని6 విద్యార్థులు విద్యలో ఉత్తీర్ణులుగా ఉండేందుకు నావంతు కృషి చేస్తానని అలాగే అన్ని స్కూళ్లలో సౌకర్యాలు ఉండేలా చూస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారిబి-2 రామకృష్ణయ్య,లింగాల ఉపాధ్యాయులు,జగన్ మోహన్ రెడ్డి, మధార్ వల్లి, ప్రభాకర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు వెంకటనాథ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ లేక పోయినా పిల్లలు స్కూల్లో చేరొచ్చు

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చెన్నూరు మండలములోని మండ ల పరిషత్ పాఠశాల తెలుగు మెయిన్ చెన్నూరు, కె.ఓ.ఆర్. కాలనీ పాటశాల, టెస్త పాఠశాల పరిధిలోని ఆధార్ లేని విద్యార్థు లను పై పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల నివాస పరిధిలోకి వెళ్ళి విద్యార్థుల తల్లి దండ్రులతో మాట్లాడి వారిని వెంటనే పాఠశాలలో చేర్చుకోవడం జరిగినది.తాత్కాలికంగా ఆధార్ నెంబరు లేకపోయినా పిల్లలను పాఠశాలలలో చేర్చుకుంటారు. పాఠశాలలో ప్రవేశానికి ప్రస్తుతం ఆధార్ కార్డు లేకపోయినా చేరవచ్చు. కానీ భవిష్యత్తులో ఆధార్ కార్డు తెచ్చుకోవాలి. దానివలన ప్రభుత్వ పథకాలను పొందటానికి ఆధార్ కార్డు అవసరం. కాబట్టి భవిష్యత్తులో తెచ్చుకోవాలి, భవిష్యత్తులో ఏ ప్రయోజనం పొందాలన్న ఆధార్ కార్డు అవసరం కాబట్టి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేయడం ఏమనగా ప్రస్తుతం ఆధార్ నెంబరు లేకపోయినా పాంశాలలలో అడ్మిషన్ ఇస్తారు, కాని భవిష్యత్తులో ఆధార్ కార్డు ఖచ్చితంగా తెచ్చుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కమిషనర్ బంగ్లా లోని పేకాట రాయుళ్లపై కేసు నమోదు

**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరపాలక సంస్థ కమిషనర్ బంగ్లాలో గత రెండు రోజుల క్రితం పేకాట ఆడుతూ నలుగురు ఉద్యోగస్తులు పట్టుబడ్డారు వారిలో ముగ్గురు ఔట్సోర్సింగ్ విధానంలో విధులు నిర్వహిస్తున్న వారు వీరిని పూర్తిగా ఉద్యోగాల నుండి తొలగించడం జరిగింది . ఒకరు సస్పెండ్ గురయ్యారు, ఈ తరుణంలో గురువారము కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి తన బంగ్లాలో పేకాట ఆడిన నలుగురు ఉద్యో గుల పైన చట్టపైనమైన చర్యలు తీసుకోవాలని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐకు ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే క్లాప్ యూజర్ చార్జెస్ అక్రమ వసూళ్ల పైన జరుగుతున్న సమగ్ర విచారణ పూర్తి అయిన వెంటనే. దోషులుగా తేలిన వారికి శాఖ పరమైన చర్యలు మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యోగులు క్రమశిక్షణలో లేకపోతే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

## ఆగస్టు 3న లింగాలలో ఐటీఐలో జాబ్ మేళా




**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలో ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో వచ్చే ఆగస్టు 3వ తేదీ ఆదివారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రసన్న రాణి తెలియ జేశారు. ఈ జాబ్ మేళాలో పలు కార్పొరేట్ సంస్థలు పాల్గొననున్నాయని, ఇప్పటికే ఐటీఐ కోర్సులు పూర్తిచేసిన అభ్యర్థులు తమ ట్రేడుల ప్రకారం ఇందులో పాల్గొని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అవసరమైన ధ్రువ పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని ఆమె సూచించారు.

## రుతుచక్ర పరిశుభ్రతపై అవగాహన




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** రుతుచక్ర పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని కమ్యూనిటీ హెల్త్ అధికారిణి (సిహెచ్ఓ) దేవి విధ్యార్థినిలను సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవసరమైన ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత మీద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు 40 శాతం రక్తహీనతకు గురై గర్భాశయ క్యాన్సర్ కు లోనవుతున్నట్లు తెలిపారు. రుతుక్రమ సమయంలో పరిశుభ్రత పట్ల పలు అంశాలను వివరించారు. గతేడాది దాదాపు 4 లక్షల మంది గర్భాశయ క్యాన్సర్ కు లోనైనట్లు వెల్లడించారు. అలాగే విధ్యార్థినిల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు కిరణ్మయి, నాగలక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్‌కు స్వాగతం



**కడప, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర టూరిజం మరియు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్ కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా కడప ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికి మంత్రికి దుర్శాలుతో తస్కరించిన కడప జిల్లా జనసేన పార్టీ నాయకులు తుంగా రమణయ్య పలికారు. జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.మంత్రిని కలిసిన వారిలో జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలు

### గ్రామ ప్రజలకు కౌన్సిలింగ్ ఇచ్చిన అర్బన్ సిఐ చాంద్ బాషా



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఆగస్టులో జరగబోవు జడ్పిటిసి ఉప ఎన్నిక సందర్భంగా గురువారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ చాంద్ బాషా తన సిబ్బందితో వెళ్లి ఈ. కొత్తపల్లి .ఎర్రపల్లి పల్లి నల్లపురెడ్డి పల్లి గ్రామంలో ప్రజలతో మమేకమై రాబోవు జడ్పిటిసి ఎలక్షన్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చినారు. అలాగే నాటుసారా. బెల్టు షాపులు మరియు మట్కా జూదము వంటి అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా ఉండాలని ఇందుకు ఎవరైనా అతిక్రమించిన ఎడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండరాదని సభలు సమావేశాలు జరపరాదని సూచిస్తూ, నాటుసారా. బెల్టు షాపులు మరియు మట్కా జూదము వంటి అసంగిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా ఉండాలని ఇందుకు ఎవరైనా అతిక్రమించిన ఎడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 2న విద్యారంగ సమస్యలపై కలెక్టరేట్ వద్ద ధర్నా విజయవంతం చేయండి..!

### ఎన్నికల హామీల ముందు ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం
### ఉపాధ్యాయులను విద్యా బోధనకు కాకుండాబోధనేతర కార్యక్రమాల్లో భాగస్వాములగా చేయడం దారుణం
### ఫ్యాప్టో నేతలు మాదన విజయకుమార్, జి.వి.సుబ్బారెడ్డి.

**బద్వేల్, మేజర్‌న్యూస్ :** విద్యా రంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఆగస్టు 2వ తేదీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కడప జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, హెచ్ఎంఏ జిల్లా అధ్యక్షులు జి.వెంకటసుబ్బారెడ్డి సంయుక్తంగా పిలుపునిచ్చారు. బద్వేల్ లోని స్థానిక ఎంఆర్సీ వద్ద ఫ్యాప్టో బద్వేలు ప్రాంతీయ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుడు ప్రతిపక్ష హోదాలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లోని నాయకులు ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చికూటమి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగావిస్మరించిందని ఆరోపించారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతామని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి పెద్దలు విద్యారంగంపై పలు ప్రయోగాలను చేస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యపరిచేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పేద, బడుగు, బల హీన వర్గాలు విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలల్లో పాలకుల విధానాల ఫలితంగా విద్యా బోధన కరువైందని, ఉపాధ్యాయులను అనునిత్యం బోధ నేతర కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం పరిపాటిగా మారిందన్నారు. ప్రభుత్వంప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకే ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నదని ఆరోపించారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి విద్యా శాఖలో అసంబద్ధాలను తొలగించాల్సింది పోయి, మండల విద్యాశాఖా ధికారి-1 పోస్టులను ప్రభుత్వ ఉపాధ్యాయులకు కట్టబెట్టడం తగదన్నారు. సమస్య న్యాయస్థానంలో ఉండగానే ఆత్రుతగా ఉత్తర్వులను జారీ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. జీవో 72, 73, 74 లను అమలు చేసి పంచాయతీరాజ్ టీచర్లకు న్యాయం చేయాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన బదిలీలలో రీఅపోర్షన్మెంట్ ద్వారా బదిలీ పొందిన ఉపాధ్యాయులకు, అప్గ్రేడ్ అయిన స్థానాలను కోరుకున్న ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతాలు చెల్లించలేదని విమర్శించారు. జీతాలు లేక ఉపాధ్యా యులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. 2024 జూలై 1వ తేదీ నాటికే 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ, గత పాలకులు, ప్రస్తుత పాలకులు ఇరువురూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తక్షణం పిఆర్సీని



ఏర్పాటు చేయాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న మూడు డిఎ ల చెల్లింపులకు తక్షణం చర్యలు చేపట్టాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభు త్వం చెల్లించాల్సిన గత పిఆర్సీ బకాయిలతోపాటు సరెండర్ లీవ్, ఏపీజి ఎల్ఐ, డీఏ బకాయిలను చెల్లించాలన్నారు. హై స్కూల్ ప్లస్ లలో వెంటనే ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టి, వాటిని యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 2004 సెప్టెంబర్ ఒకటవ తేదీ కి ముందు విడుదలైన నోటిఫికేషన్ ద్వారా నియమితులైన వారందరికీ కేంద్ర ప్రభుత్వం మెమో 57ను అమలు చేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలన్నారు. అంతర్ జిల్లా బదిలీలను నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలని, పరీక్షలు తెలుగులో కూడా రాసేందుకు అవకాశం కల్పించాలని వారు కోరారు. సూపర్ న్యూమరీ పోస్టులను ఏర్పాటు చేసి భాషోపాధ్యాయులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపాధ్యా యుల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు గంజి పెంచలయ్య, టి.శివ ప్రసాద్, కె.సుధాకర్, ఎం.సుబ్బరాయుడు, ఎస్.దేవానందం, సి.కంచిరెడ్డి, పి.చంద్రశేఖర్ యాదవ్, ఎస్.మస్తాన్ వలి, ఎన్.పవన్ కుమార్, ఎస్.బాల య్య, ఆర్.రాజా, కొండయ్య, ఎ.లాజరయ్య, వెంకట సుబ్బయ్య, సుబ్ర హ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవలో ఉద్దండుడు

### రిటైర్డ్ తహశీల్దార్‌కు ఘన సన్మానం




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** రెవెన్యూ శాఖలో ఎన్నో ఏళ్లుగా సేవలు అందిస్తూ పదవీ విరమణ చెందిన రాజుపాళెంతహశీల్దార్ జి. వెంకటేశ్వర్లు అత్యుత్తమ సేవలు అందించారని వివిధ మండలాల నుంచి వచ్చిన తహశీల్దారులు ప్రశంసించారు గురువారం మండల తాహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో వెంకటేశ్వర్లకు రెవెన్యూ సిబ్బంది పెద్ద ఎత్తున ఘన సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డిఓ కార్యాలయం ఏవో ఇక్బాల్ భాషప్రొద్దుటూరు తహశీల్దార్ గంగయ్య మైదుకూరు తాహశీల్దార్ రాజసింహ నరేంద్ర కాశినాయన మండలం తాహశీల్దార్ వెంకటసుబ్బయ్య రాజుపాలెం డిప్యూటీ తాహశీల్దార్ జె.మనోహర్ రెడ్డి మండల ఏవో శివరామకృష్ణారెడ్డి పదవీ విరమణ చెందిన తాహశీల్దార్ వెంకటేశ్వర్ల సేవలను కొనియాడారు చాలా ఏళ్లుగా రెవెన్యూ శాఖలో పనిచేస్తూ మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారన్నారు ప్రజలు రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు రాజుపాళెం రెవెన్యూ సిబ్బంది ఆర్ ఐ హుస్సేన్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వల్లి జూనియర్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి గ్రామ రెవెన్యూ అధికారులుఅశోక్ కుమార్ కృష్ణమూర్తి ఎల్లారెడ్డి సరళ రాజశేఖర్ రెడ్డి వరద శేఖర్ చంద్రశేఖర్ రఫీ జయన్న తదితరులు పదవీ విరమణ చెందినతాహశీల్దార్ కు ఘన వీడ్కోలు పలికారు

# మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యేని కలిసిన ఎంపీపీ వీరనారాయణరెడ్డి



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠం మండల ఎంపీపీ,రాష్ట్ర ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షుడు చిలేకంపల్లి వీరనారాయణరెడ్డి,వారి తమ్ముళ్లు సింగిల్ విండో మాజీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి,మల్లేపల్లి ఉపసర్పంచ్ కొండారెడ్డి వీరనారాయణరెడ్డి కుమారులు తులసి,సీతా రామిరెడ్డి గురువారం ప్రొద్దుటూరులో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు.

# ప్రజల్లో మమేకమైన పోలీస్ నాగశేషారెడ్డి

### పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలు
### పదవి విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం..




వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన వల్లూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ పదవీ విరమణ చెందిన చింతకుంట నాగశేషారెడ్డికి ఘన సన్మానం నిర్వహించారు, గురువారం కడపలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో డిఎస్ పి వెంకటేశ్వర్లు రిజర్వు ఇన్స్పెక్టర్ టైటాస్ ఆధ్వర్యంలో పదవి విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ నాగశేషారెడ్డిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు, నాగ శేషారెడ్డి విధులు పట్ల అంకితభావంతో పనిచేస్తూ పోలీస్ శాఖ ఉన్నత అధికారుల నుంచి మంచి ప్రశంసలు అందుకున్నారు, 1990లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నల్గొండలో కానిస్టేబుల్ గా జాయిన్ అయి, వైయస్సార్ కడప జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేశారు, చివరిగా వల్లూరు పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ పదవి విరమణ చెందారు, జిల్లా ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా హెడ్ కానిస్టేబుల్ చింతకుంట నాగ శేషారెడ్డి వారి భార్య బంధుమిత్రులతో కలిసి ఘనంగా సన్మానించి పోలీస్ శాఖలో ఘనంగా పనిచేసిన విధానాన్ని గుర్తు చేసుకుంటూ శుభాకాంక్షలు తో వీడ్కోలు తెలిపిన తోటి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు..

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మాస కల్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే ఆహ్వానించిన శ్రీ వెంకటాద్రి స్వామి

**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠంలో జరుగు శ్రీ మాతా గోవింద మాంబ సమేత శ్రీ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారి తొలి మాస కల్యాణ మహోత్సవమునకు లిఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ ను ఆహ్వానించిన పూర్వపు మఠాధిపతి జేష్ట కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి గురువారం ప్రొద్దుటూరులో పుట్ట సుధాకర్ యాదవ్ నివాసంలో ఆయనను కలిసి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి నామాలతో ఉన్న శాలువాతో సన్మానించారు. అనంతరం ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేసి ఈనెల 6న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి తొలి మాస కళ్యాణ్ మహోత్సవంలో పాల్గొనాలని వారు కోరారు. ఆయన వెంట పూర్వపు మఠాధిపతి చిన్న కుమారుడు శ్రీ దత్తాత్రేయ స్వామి. పూర్వపు మేనేజర్ పెంచలయ్య కుమారుడు పిపిఎన్ ప్రసాద్‌లు ఉన్నారు.



# నాణ్యత పాటించండి - ప్రజల ఆరోగ్యాలు కాపాడండి

### పురపాలక కమిషనర్ రాముడు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని హెటలలో టీ దుకాణాలలో నాణ్యత పాటించండి ప్రజల ఆరోగ్యాలు దృష్టిలో ఉంచుకొని కాపాడండి అన్ని పులివెందుల పొరపాల కమిషనర్ రాముడు సూచించారు. ఈ కార్యక్రమల్లో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ డి.రాముడు వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలతో కలిసి ఈ రోజు ఉదయం పలు టీ మరియు కాఫీ షాపులను తనిఖీ చేశారు.నాణ్యమైన ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించని ఐ.ఎస్. ఐ.మార్క్ కలిగిన టీ మరియు కాఫీ పొడులనే వాడాలని షాపు యజమానులకు సూచించారు. అంతేకాక టీ షాపుల యందు క్యాన్సర్కు కారణమయ్యే పేపర్ గ్లాస్ లను ఉపయోగించ రాదు అన్నారు. అనంతరం వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీలు మారుతీ హాల్ రోడ్డు నందలి పలు కర్రీస్ షాపులను తనకీ చేసి ప్రభుత్వ నిషేధిత సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ సిబ్బంది షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ గురువార సాయిబాబాకు ప్రత్యేక పూజలు

### అన్నదాన కార్యక్రమం



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో శ్రావణమాసం గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాత నమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహ కారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగు తుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగు తోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం, దూలం వారి పల్లె గ్రామ వాస్తవ్యులు పంజగల ఓబయ్య, శ్రీమతి లింగమ్మ గార్ల ఏకైక పుత్రుడు చి.॥ ఓబులేసు మరియు కడప జిల్లా, వీరపనాయుని మండలం, ఓబుల్‌రెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు నీలం శివయ్య, శ్రీమతి గంగాదేవి గార్ల ఏకైక పుత్రిక చి.॥ల.॥సౌ. పుష్పావతి తో వివాహము జరిగిన శుభ సందర్భంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వారితోపాటు వైసిపి నాయకులు గురువిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సుదర్శన్, జిల్లా యాక్టివేట్ కన్వీనర్ చిత్తా రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి, సర్పంచ్ వైసీపీ నాయకులు జయన్న, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి దిగోవ పల్లె సింగరయ్య తప్పెట నాగయ్య పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలి

### అవాంఛనీయ సంఘటనలు నిర్వహిస్తే చర్యలు తప్పవు - పులివెందుల అర్బన్ చాంద్ బాషా



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రానున్న జడ్పీటీసి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున గ్రామ ప్రజలు అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా నేరస్థులవుతారని, ప్రశాంత వాతావరణంలో మీ ఓటు హక్కుల ఉపయోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పులివెందులలో జరగబోవు జడ్పీటీసి ఉప ఎన్నిక సందర్భంగా బుధవారం రాత్రి పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ తన సిబ్బందితో వెళ్లి ఆర్ .తుమ్మలపల్లి గ్రామంలో ప్రజలతో మమేకమై రాబోవు జడ్పీటీసి ఎలక్షన్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకోవాలని వారికి కౌన్సిలింగ్ ఇచ్చినారు. ఇందుకు ఎవరైనా అతిక్రమించిన ఎడల వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరు గుంపులుగా ఉండరాదని సభలు సమావేశాలు జరపరాదని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఇన్చార్జి మంత్రి

**జమ్మలమడుగు, ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజకవర్గంలో శుక్రవారం జరగనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను గురువారం జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత తోపాటు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి , జమ్మలమడుగు నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి, పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బి.టెక్. రవి, కమలాపురం ఎమ్మెల్యే పుత్ర చైతన్య రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి, కడప జిల్లా కూటమి ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి సమీక్షించారు. సీఎం పర్యటన అన్ని విధాలుగా విజయవంతంగా జరిగేలా విభాగాల మధ్య సమన్వయం, ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సూచనలు అందించారు.

# ప్రముఖ డాక్టర్ బాల కృష్ణారెడ్డి తెల్లపాడు పాఠశాలలో పేద విద్యార్థులకు, విద్యా సామాగ్రి పంపిణీ

### అభినందనలు తెలిపిన ఉపాధ్యాయ బృందం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న పేద విద్యార్థులకు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు మరియు అంగన్వాడి విద్యా ఓర్థిని విద్యార్థులకు సుమారు 70 మంది విద్యార్థిని విద్యార్థులకు పల కలు పెన్సిల్లు కంపోషన్ బాక్సులు అందించి తన దాతృత్వాన్ని చాటు కున్న పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బాల కృష్ణారెడ్డి గారి దాతృత్వం పై పలువురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యులు ప్రసాద్ రెడ్డి, మస్తాన్ వల్లి మరియు ఉపాధ్యాయుల బృందం గుడిమే జోజీ రావు, ప్రభాకర్ రెడ్డి, ప్రభు కుమార్, కిరణ్ కుమార్, వి. వినోద్ కుమార్, విజయలక్ష్మి, మధుసూదన్, మునేయ్య,తది తరులు పాల్గొ న్నారు.డాక్టర్ గారికి హృదయపూర్వక కతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

# పదవి విరమణ పొందడం అదృష్టం

### పోలీస్ సిబ్బందిని సన్మానించిన కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జులై నెలాఖరున పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బంది ని శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కడప డి.ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటివరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అదృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. విధి నిర్వహణలో అప్పటి కఠిన పరిస్థితుల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం సాధారణ విషయం కాదని, నిబద్ధత, అంకితభావంతో పోలీస్ శాఖకు అందించిన సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్.ఐ టైటస్, డి.పి.ఓ ఏ.ఓ జ్యోతి, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఈ.సి మెంబర్ ఏప్రిన్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,



# వర్మికల్చర్- వర్మి కంపోస్ట్ సర్టిఫికెట్స్ కోర్స్ ప్రారంభ కార్యక్రమం

**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జువాలజీ డిపార్ట్మెంట్ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత ఆధ్వర్యంలో వర్మీ కల్చర్ మరియు వర్మీ కంపోస్ట్ సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ వర్మీ కంపోస్ట్ అంటే వానపాములను ఉపయోగించి సేంద్రియ వ్యర్థాలను కుళ్ళింప చేసి తయారు చేసే ఒక రకమైన ఎరువు అని, ఈ ప్రక్రియని వర్మీ కంపోస్ట్ అంటారని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయంలో ఈ ఎరువును ఎక్కువగా వాడి నాణ్యమైన పంటలను పండిస్తున్నారని తెలియజేశారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాల నారాయణ మాట్లాడుతూ వానపాములు అపకారం చేయడం తెలియని జీవులని,వీటి ఎరువు అధిక పోషకాలను కలిగి ఉంటుందని తెలియజేశారు. డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ మానవునికి ఉపయోగం లేక వదలి వేసిన కుళ్ళిన కూరగాయలు మరియు ఆకులు చెత్త చెదారం మొదలైన వాటిని వానపా ములు ఆహారంగా తీసుకొని కాలుష్య నివారణకు తోడ్పడతాయని, నేలను గుల్లగా చేసి మొక్కలకు కావలసిన



పోషక పదార్థాలు,నీరు,ఆక్సిజన్ సమృద్ధిగా అందచేస్తాయని,వానపాములు రైతులకు నేస్తాలని,వానపాము జీర్ణ వ్యవస్థలో మట్టి మరియు సేంద్రియ పదార్థాలు అనేక రూపాంతరాలు చెంది అనేక రసాయనాలతో మిళితమై వ్యర్థ పదార్థాలను విసర్జించటం వల్ల మంచి పోషకాలను కలిగి ఉంటాయని,వర్మీ కంపోస్ట్ ను స్వయం ఉపాధి గా కూడా అభివృద్ధి చేసుకొనవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనార్ధన,ప్రవళిక జంతు శాస్త్ర విభాగపు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# త్రాగునీరు లేక డ్రైవర్లు కండక్టర్లు ఇబ్బందులు

## మరమ్మత్తులకు నోచుకోని వాటర్ ప్లాంట్

## చోద్యం చూస్తున్న ఆర్టీసీ అధికారులు




**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ గ్యారేజ్ లో గల వాటర్ ప్లాంట్ మరమ్మతులకు నోచుకోక, డ్రైవర్లకు కండక్టర్లకు త్రాగునీరుకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు ఆర్టీసీ సిబ్బంది చోద్యం చూడడం జరుగుతుందని డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్, సిబ్బంది వాపోతున్నారు. ఈ సందర్భంగా కండక్టర్లు డ్రైవర్లు ఆర్టీసీ గ్యారేజీ లో పనిచేస్తున్న సిబ్బంది పత్రికాముకంగా తెలియజేస్తూ గ్యారేజీలో ఉన్న వాటర్ ప్లాంట్ గత కొంతకాలంగా చెడిపోయినం దువలన, మంచినీరు లేక పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, సంబంధిత అధికారులకు పలుమార్లు వారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు డ్రైవర్లకు కండక్టర్లకు సిబ్బందికి దాహార్తి ఇచ్చే విధంగా చర్యలుచేపట్టాలని ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# వేరుశనగ పంటను పరిశీలన

## వ్యవసాయ శాఖ సంచాలకులు నరసింహారెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండలంలోని సుంకేసుల గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఏవీ నరసింహారెడ్డి గారు వేరుశనగ పంట పొలాలను పరిశీలించడం జరిగింది. వేరుశనగ పంటలో పచ్చదోమ ఆశించి ఆకులు చివర్ల ఎరుపుగా కాలినట్లు కనిపిస్తుంది అని తెలిపారు. వేరుశనగ పంట లో ఎకరాకు 20 చొప్పున పసుపు మరియు నీలం రంగు జిగురట్టలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలియజేశారు.

వేరుశనగలో పచ్చ దోమ నివారణకు గాను ఇమిడా క్లోప్రీడ్ 0.4 ఎంఎల్, లీటర్ నీటికి మరియు 13:0:45 ను 1 కిలో ఎకరాకు పిచికారి చేయాలని తెలియచేశారు. రైతులు తప్పనిసరిగా జిప్సంను ఎకరాకు 200 కేజీల చొప్పున వేరుశనగ పంటలో తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు.

# ప్లాస్టిక్ వ్యర్థాలను సద్వినియోగం చేస్తే పరిసరాల పరిరక్షణ




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ వ్యర్థాలను సద్వినియోగం చేస్తే పాఠశాల పరిసరాలను పరిరక్షించవచ్చని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ సైన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డి.ఇందిర తెలిపారు. గురువారం మండలంలోని గోపవరం గ్రామంలో వున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గోపావరం పాఠశాలలో ప్లాస్టిక్ వ్యర్థాల వినియోగంపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, వ్యర్థాలను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందడమే కాకుండా పర్యా వరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను సద్విని యోగం చేసుకోవడం ద్వారా పాఠశాల మరియు పరిసరాలను శుభ్రంగా, పర్యావరణహితంగా మార్చవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యా యురాలు సుధారాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎల్ ఆర్ ఎస్ పథకాన్ని వినియోగించుకోవాలి

## ఎర్రగుంట్ల పురపాలక కమిషనర్ శేషఫణి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** లే-అవుట్ రెగ్యులైజేషన్ ఎల్ఆర్ఎస్ పథకాన్ని ఎర్రగుంట్ల పురపాలక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎర్రగుంట్ల పురపాలక కమి షనర్ శేషఫణి కోరారు. గురువారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎర్రగుంట్ల పురపాలక పరిధిలో అనుమతి లేకుండా వేసిన లే అవుట్లులో ప్లాట్లు కొను గోలు చేసిన ప్రజలు నామమాత్రపు రుసుం తో వాటిని క్రమబద్ధీకరణ చేయిం చుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిం దన్నారు. ఏళ్ల తరబడి అనుమతి లేకుండా వేసిన లే అవుట్ లో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు క్రమబద్ధీ కరణ కోసం ఎదురు చూస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ పథకము ద్వారా క్రమ బద్ధీ కరణకు ప్రత్యేక జీవనం విడుదల చేసిందన్నారు. కావున ఎర్రగుంట్ల పుర పాలక ప్రజలు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టిపిఓ రమణారెడ్డితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛంద పదవి విరమణ

## - శాలువతో ఘన వీడ్కోలు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న నసిరుద్దీన్ తాహీర్ స్వచ్ఛంద పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు హెచ్ఎం శివమునెమ్మ అన్నారు. గురువారం ఆ పాఠశాల ఆవరణంలో శాలువ కప్పి, మెమోంటో అందజేశారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ పదవి విరమణ చేసిన ఉపాధ్యాయుడు తాహీర్ సర్వీస్ ఉన్నప్పటికీ ఆరోగ్య రీత్యా, ప్రస్తుత విద్యా విధానాల వల్ల విద్యాబోధన సాగించడం కష్టసాధ్యం అని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం పట్ల విద్యా బోధన కుంటు పడుతుందన్నారు. ఇకనైనా ప్రభుత్వాలు విద్యా విధానాల్లో బోధనకే పరిమితం చేసి, విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే ఉపాధ్యాయుడు తాహీర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉత్తమ విద్యని అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జువారిలో టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల మండల పరిధిలోని జువారి సిమెంట్ ఫ్యాక్టరీ లోని కాలనీ ఆసుపత్రి లో గురువారం ఎర్రగుంట్ల ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జ్యోష్నా అధ్యక్షతన టీబీ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. జూవారి సిమెంట్ హెల్త్ విభాగం , మేనేజ్మెంట్ తోడ్పాటుతో టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ సందర్భంగా జూవారి సిమెంట్ కర్మాగారం నందు అక్కడ పనిచేస్తున్న కార్మికులకు టిబి వ్యాధి సోకే విధానం, టిబి లక్షణాలు, టిబి పరీక్ష మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. టిబి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారం, టిబి సోకితే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం ఏ విధంగా అందిస్తారు, అని కమలాపురం టిబి క్లస్టర్ అధికారి సునీల్ వివరంగా చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమం లో జూవారి ఫ్యాక్టరర్ఖు డాక్టర్ నరసింహ రెడ్డి, ఫ్యాక్టరీ వైద్య సిబ్బంది, ఎర్రగుంట్ల ప్రభుత్వ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# టిట్కో చైర్మన్‌ను కలిసిన జనసేన నాయకులు లక్ష్మయ్య



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టిట్కో చైర్మన్ మరియు జనసేన పార్టీ క్రమ శిక్షణ కమిటీ వేముల పాటి అజయ్ కుమార్ ను గురువారం నెల్లూరులో పోరుమామిళ్ల మండల జనసేన పార్టీ నాయకులు శీలంశెట్టి లక్ష్మయ్య మర్యాద పూర్వంగా కలిశారు. అనంతరం లక్ష్మయ్య మాట్లా డుతూ బద్వేల్ నియోజక వర్గం లోని జనసేన పార్టీ బలోపేతం మరియు సమస్యల గురించి ఆయన తో చర్చించడం జరిగిం దన్నారు. త్వరలో టిట్కో చైర్మన్ బద్వేల్ నియోజకవర్గంలో పర్యటిస్తారని లక్ష్మయ్య తెలిపారు.

# హామీలు నెరవేర్చని కూటమి ప్రభుత్వం

## మాజీ ప్రభుత్వ సలహాదారుడు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలం గానుగపెంట మరియు ఎస్వి రామాపురం పంచాయతీల్లో చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు చేస్తూ కార్యక్రమాన్ని మాజీ ప్రభుత్వ సలహాదారులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ప్రజలకు మోసం చేసి ఓట్లు వేయించుకొని గెలిచి ప్రస్తుతం ఈ ఏడాది పాలనలో ప్రజలను మోసం చేయడం దారుణం అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఎంత బాకీ పడ్డారో తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం. కుంటూ పడిందని,నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని, రైతులకు సంబంధించి అన్ని పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మో హన్ రెడ్డి ఎన్నికలకు ముందు చెప్పిన ప్రతి ఒక్క హామీని నవరత్నాల కార్య క్రమంలో పూర్తి చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఈ కార్య క్రమంలో కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు వెంగళరెడ్డి ,గానుగపెంట సర్పంచ్ చిన్నవీరభద్రుడు, మరియు ఎస్ వి రామాపురం సర్పంచ్ బాలయ్య, ఎంపీటీసీ కృష్ణారెడ్డి. వైసీపీ నాయకులు వెంకటయ్య, డా. భాష, వెంకటసుబ్బయ్య, బాబు, లక్కినేని ఓబయ్య, నారాయణ, రమ ణయ్య తదితరులు పాల్గొన్నారు.వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిమిసంహారక మందులు పిచికారి చేసే డ్రోన్స్ సద్వినియోగం చేసుకోండి

### పులివెందులలో డ్రోన్లు అందుబాటు

### టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరి వెంకట్రామిరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రైతులు ప్రతి ఒక్కరు రోజును సద్వినియోగం చేసుకోవాలని టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు వైయస్సార్ సర్కిల్ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీరామ్ కిసాన్ డ్రోన్స్ ను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన హాజర య్యారు. ఈ సందర్భంగాఆయన డ్రోన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ్ కిసాన్ డ్రోన్స్ యజమాని మనోహర్ రైతుల కోసం క్రిమిసంహారక మందులు పిచికారి చేసే డ్రోన్స్, ఎరువులను చల్లే డ్రోన్స్ ను అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ డ్రోన్స్ వలన చాలా ఉపయో గాలు ఉన్నాయన్నారు. డ్రోన్స్ తో మందులు పిచికారి చేస్తే క్రిమిసంహారక మందులు ఆదా అవుతాయన్నారు. వర్షాలు పడినప్పుడు మందులు పిచికారి చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉండేదని డ్రోన్స్ రావడంతో ఇప్పుడు చాలా సులభతరమైందన్నారు. వరి పంట, శనిగ పంట, వేరుశనగ పంటకు ఎరువులు చల్లేందుకు పులివెందులకు డ్రోన్లు అందుబాటులోకి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్క రైతు ఈ డ్రోన్ ను ఉపయో గించితే ఖర్చు తగ్గిపోవడంతో పాటు, డబ్బులు ఆదా అవుతా యన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబిడ్డ హరి, పఠాన్, మురళి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాఘవేంద్ర, భాష, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాముఱాత్రి ఇండిపెండెంట్ ఫిల్మ్ ట్రైలర్ విడుదల

## ప్రొడ్యూసర్ మంజునాథరెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని రంగనాథ స్వామి గుడి సమీపంలో ఉన్న కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న మైరాస్ కిచెన్ రెస్టారెంట్లో జాముఱాత్రి ఇండిపెండెంట్ ఫిల్మ్ ట్రైలర్ను మా ఊరి సినిమా, రిచ్ కిడ్ సినిమా ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి ట్రైలర్ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాముఱాత్రి ఇండిపెండెంట్ ఫిలిం ప్రొడ్యూసర్ అర్హ నాయుడు, నంద వర్ధన్ నాయుడు, డైరెక్టర్ దాసరి అవినాష్ తీసిన ఇండిపెండెంట్ ఫిలిం ఎంతో బాగుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ జాముఱాత్రి ఇండిపెండెంట్ ఫిలిం ను డైరెక్టర్స్ కట్ యూట్యూబ్ ఛానల్ లో చూసి సబ్స్క్రైబ్ చేసుకొని వారిని ఆదరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దాసరి అవినాష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఇండిపెండెంట్ ఫిలిం చూసి లైక్ చేసి, ఆదరించాలన్నారు. పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ రైతుబిడ్డ హరి మాట్లాడుతూ ఈ ఇండిపెండెంట్ లఘు చిత్రాన్ని తీసేందుకు అవినాష్ అన్న టీం ఎంతో కష్టపడ్డారు అన్నారు. ప్రతి ఒక్కరు వారిని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెమెరామెన్, తౌషిఫ్ కె డి అసోసియేట్ డైరెక్టర్ మణిదీప్,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రామ్ నర్రవుల, లైన్ ప్రొడ్యూసర్ పట్నం శివ, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,మురళి, రాఘవేంద్ర రెడ్డి, పఠాన్, భాష, తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలు తదనుగుణంగా స్పందించవలసినది

**- ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం తనిఖీ చేసిన ఎంపిడిఓ రామకృష్ణ**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం అన్ని పంచాయతీలలో నిర్వహిస్తున్న సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ చిన్న సింగన పల్లె గ్రామంలో తనిఖీ చేశారు. గురువారం మండల పరిధిలోని చిన్న సింగనపల్లి గ్రామం నందు నిర్వహించబడిన ఇంటింటికి చెత్త సేకరించు కార్యక్రమం నందు దువ్వూరు మండల అభివృద్ధి అధికారి మరియు గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహణను తనిఖీ చేసి ప్రజలకు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. మరియు ప్రభుత్వం నిర్వహించే ఐవిఆర్ఎస్ కాల్స్ పై ప్రజలు తదనుగుణంగా స్పందించ వలసింది గా ప్రజలకు తెలియ జేశారు. మరియు గ్రామ సచివాలయ సిబ్బందిని ప్రతిరోజు చెత్త సేకరణ కార్యక్రమం సమీక్షించ వలసిందిగా ఆదేశించి ఉన్నారు.కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నైతిక విలువలు, భగవద్భక్తి అందించే మహావతార్ నరసింహ సినిమాను ప్రజలు ఆదరించాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** నైతిక విలువలు, భగవద్భక్తి అందించే మహావతార్ నరసింహ సినిమాను ప్రజలు ఆదరించాలని ప్రొద్దుటూరు ఇస్కాన్ బృందం పిలుపునిచ్చారు. గురువారం మహావతార్ నరసింహ సినిమాకు ప్రొద్దుటూరు ఇస్కాన్ బృందం నగర సంకీర్తనలు చేసుకుంటూ వెళ్లారు. ఈ సినిమా ఇస్కాన్ భక్తులు తీసింది కాబట్టి ఇలాంటి సినిమాల ద్వారా ప్రజలందరూ కూడా చక్కటి నైతిక విలువలను అలాగే, భగవద్భక్తి, భగవంతుని మీద ఆధారపడితే భగవంతుని నామం మీద ఆధారపడితే ఏమవుతుంది అనేది ఈ సినిమా ద్వారా మనం నేర్చుకోవచ్చన్నారు. ప్రహ్లాద్ మహారాజ్ ఎన్ని కష్టాలు వచ్చినప్పటికీ భగవంతుని నామం ద్వారా వాటన్నిటి నుంచి చాలా సులభంగా బయటపడ్డారని, కాబట్టి ప్రస్తుతం ఎన్నో కష్టాలతో ఎన్నో దుఃఖాలతో బాధపడుతున్న ఈ సమాజానికి ఇలాంటి సినిమా అవసరం ఎంతో ఉందని వివరించారు. కాబట్టి ప్రతి ఒక్కరు మీ కుటుంబ మిత్ర బంధు పరివారంతో ఈ సినిమాకు వెళ్లి దీనిని దర్శించి మీయొక్క జీవితంలో మార్పును పొందాలని పిలుపునిచ్చారు.

# బ్రౌన్ జయంతిని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించాలి

**కడప టౌన్ మేజర్‌న్యూస్ :** సిపి బ్రౌన్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సిపి బ్రౌన్ గ్రంథాలయ సలహా మండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్ ఒక ప్రకటనలో కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా పర్యటనలో భాగంగా ఆగష్టు 1 వ తేదీ గండికోట ను సందర్శించ డం అభినందనీయన్నారు.ఈ సందర్భంగా గత సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్నటువంటి బ్రౌన్ జయంతి గురించి సిఎం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.2023 సెప్టెంబర్ 26 వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సీఈఓ తెలుగు భాషా సముద్ధారకుడు, తెలుగు సూర్యుడు" గా పిలవబడే చార్లెస్ బ్రౌన్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరిపే విధంగా జీవోను విడుదల చేయమని సిఫారసు చేశారన్నారు. ఇప్పటివరకు సిఎం కు పలుమార్లు లేఖలు రాయడం జరిగిందన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, కడప జిల్లా నోడల్ అధికారి సౌరబ్ గౌర్ జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత బ్రౌన్ గ్రంథాలయాన్ని సందర్శించి బ్రౌన్ సేవలను ప్రస్తుతిస్తూ తప్పకుండా బ్రౌన్ జయంతిని ప్రభుత్వం నిర్వహించే విధంగా ప్రయత్నం చేయగలమని తెలిపారన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన కంప్యూటర్ ఫైల్ నం.2218853 మీ పేషీలో పెండింగ్ లో ఉన్నదని తెలిసిందన్నారు. దయచేసి ఆరు నెలల పైగా మీ పేషి లో సంబంధించిన ఫైలు ఉండడం విచారకరం అన్నారు .దయచేసి ఈ విషయం పరిశీలించి మీ కడప పర్యటనలో జరిగే సభలో బ్రౌన్ జయంతిని గురించి అధికారికంగా ప్రకటన చేయవలసిందిగా సిఎం ను కోరారు.ప్రపంచ తెలుగు భాషాభిమానుల,బ్రౌన్ అభిమానుల చిరకాల కోరిక పై సత్వరమే తగు చర్య తీసుకోవాలని విన్నవించారు.

# పెరటి తోటలో సేంద్రియ పద్ధతుల ద్వారా వ్యవసాయ పలాలు ఎంతో ఆరోగ్యకరం

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** పెరటి తోటలో సేంద్రియ పద్ధతుల ద్వారా వ్యవసాయ పలాలు ఎంతో ఆరోగ్యకరమని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మార్నింగ్ వాక్‌లో భాగంగా రాజు గారి వీధిలో పర్యటిస్తుండగా రాజు గారి వీధిలో పెరటి తోట పెంచు తున్న ప్రాంతాన్ని సందర్శించి పెరటి తోటను ఏర్పాటుచేసి సేంద్రియ పద్ధ తుల ద్వారా వివిధ రకాల కూరగాయలను పండిస్తున్నరాగే శివమ్మ ను అభి నందించి సన్మానించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పెరటి తోట వలన ఉపయోగాలు అనేకం ఉన్నాయి. ఇవి కేవలం కూర గాయలు, పండ్లు, పువ్వులు పెంచడానికి మాత్రమే కాకుండా, మానసిక, శారీరక ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా ఎంతో ఉపయోగ పడతా యన్నారు. పెరటి తోటలో పండించిన కూరగాయలు, పండ్లు తాజావిగా, సేంద్రీ యంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అదేవిధంగా ఇంట్లో పెంచుకున్న కూరగాయలు, పండ్లు అధిక ధరలతో కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు డబ్బు కూడాఆదా అవుతుంది అన్నారు . పెరటి తోటలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయి.గాలిని శుద్ధి చేసి స్వచ్ఛమైన గాలిని ప్రజలకు కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
KADAPA కడప జిల్లా
01 - 08- 2025 శుక్రవారం

# అనధికార లేఅవుట్‌లను రెగ్యులరైజేషన్ (ఎస్ఆర్ఎస్) అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేలు పట్టణ ప్రజలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎస్ఆర్ఎస్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ పరిధిలోని అనధికార లేఅవుట్లు లలో నివాస స్థలాలను కొనుగోలు చేసిన వ్యక్తులు రాష్ట్ర ప్రభుత్వం జి.వో.ఎం.ఎస్.నెం. 134, తేది: 26.07.2025 ద్వారా అనధికారిక లే-అవుట్లనుక్రమబద్ధీరకణచేసుకునేందుకు ఆదేశాలు జారీ చేయడం జరిగినదిఅని ఉన్నత అధికారులఆదేశాల మేరకు తేది: జూన్ 30, 2025 కి ముందు అనధికారిక లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు ఎవారైనా జులై 26 తేది నుంచి 90 రోజుల్లోపు ఎల్ఆర్ఎస్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చును అని ఆయన తెలిపారు. అనధికార లేఔట్లలో స్థలాలను కొనుగోలు చేసిన వినియోగదారుడుక్రమబద్ధీకరణ కొరకు ప్రస్తుత మార్కెట్ విలువప్రకారం 14 శాతం చార్జీలు(10% లేఔట్ ఓపెన్ స్పేస్ అందుబాటులో లేని ఎడల) మరియు లేఔట్ రెగ్యులరైజేషన్ చార్జీలు చెల్లించి క్రమ బద్ధీకరణ చేసుకోవచ్చును అని లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎస్ఆర్ఎస్) పథకానికి సంబంధించి ఎటువంటి సందేహాలున్న బద్వేలు పురాపాలక సంఘం నందు టౌన్ ప్లానింగ్ విభాగం నందు అధికారులను సంప్రదించ గలరు అని ఆయన తెలిపారు. బద్వేల్ పురపాలక సంఘం నందు అనధికారిక లేఅవు ట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన యజ మానులు రేపు అనగా ఆగస్టు 1 తారీకు 11 గంటలకు మునిసిపల్ కార్యాలయం నందు జరుగు టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం సమావేశం కు హాజరయి తమ సందేహాలను ఉంటే వాటి పరిష్కారం కొరకు అధికారులు వివరించేందుకు మీకు సహకరిస్తారని మునిసిపల్ కమిషనర్ తెలిపారు.

# డొక్కా సీతమ్మ వంటశాలను తనిఖీ చేసిన కమిషనర్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి గురువారం మధ్యాహ్నం డొక్కా సీతమ్మ భోజనం వంటశాల ను పరిశీలించడం జరిగింది. అందులో భాగంగా స్టాక్ ఇన్ మరియు అవుట్ రికార్డులను పరిశీలించారు వంటశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు, కూరగాయలను తాజాగా ఉంచవలసిందిగా వంటశాల సిబ్బందికి తెలియజేశారు. అలాగే వైయస్సార్ ఆడిటోరియంలో వాటర్ లీకేజీ సమస్యను పరిశీలించారు, అక్కడ నీరు ఏవిధంగా వస్తుందని అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఎర్రముక్కపల్లె నుంచి అంగడి వీధికి వెళ్లే మార్గంలో రైల్వే అండర్ బ్రిడ్జి చుట్టుపక్కల ఉన్నటువంటి ఇళ్లను పరిశీలించారు, రైల్వే అండర్ బ్రిడ్జి వల్ల వైన్డింగ్ మార్క్ లను పరిశీలించారు. కృష్ణ సర్కిల్ నుంచి దేవుని కడప కు వెళ్లే మార్గంలో రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెత్తను గమనించి వెంటనే తొలిగేయాలని సిబ్బందికి తెలియజేశారు, మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న వైన్ షాప్ లో వ్యర్థాలు రోడ్డుపైకి వస్తున్నాయని వ్యాపారస్తులకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం క్లాప్ యూజర్ చార్జెస్ అక్రమ వసూలు పై జరుగుతున్న సమగ్ర విచారణను కమిషనర్ పరిశీలించారు.

# వైసిపి జడ్పీటిసి అభ్యర్థిగా నామినేషన్ వేసిన హేమంత్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం అంజాద్ భాషా,జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి , మేయర్ సురేష్ బాబు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి జడ్పీటిసి, అభ్యర్థులు,వైకాపా నాయకుల ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపి తరపున పులివెందుల జడ్పీటిసి అభ్యర్థిగా కడప జడ్పీ సీఈవో ఓబులమ్మ కి తన నామి నేషన్ పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలోని తుమ్మలపల్లె చెందిన మహేశ్వర్ రెడ్డి అకాల మరణం తో కొంతకాలంగా ఎంపీటీసీ స్థానం ఖాళీగా ఉంది . ఈ ఎంపీటీసీ స్థానానికి పూర్తి చేసేందుకు ప్రభుత్వం ఉప ఎన్నికలను నిర్వహించడానికి నోటిఫికేషన్ విడుదల చేయడంతో వైఎస్ఆర్సీపి అధిష్టానం మరణించిన మహేశ్వర్ రెడ్డి కుమారుడైన జస్వంత్ రెడ్డికి జడ్పీటిసి సీట్ ఇవ్వడం జరిగింది. మహేశ్వర్ రెడ్డి కుమారునికి ప్రతి ఒక్కరు సహక రించి జడ్పీటిసి స్థానాన్ని గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు . ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు

# చెత్త పన్ను అవినీతిపై విచారణ చేపట్టండి

## టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థలో చెత్త పన్ను వసూళ్లలో అవినీతిపై విచారణ చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ కు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ మాధవి లేఖ రాశారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ వేసి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. వైసిపి ప్రజా ప్రతినిధులు అవినీతికి పాల్పడడం, అధికారులను బలి చేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. 2020 నుంచి చెత్త పన్ను వసూలు చేయడం ప్రారంభించారని, ఐదేళ్లలో పన్ను వసూళ్లు రాబడి తగ్గుతూ వచ్చిందని లెక్కలేసి చెప్పారు.కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది మాత్రమే అయిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే చెత్త పన్ను రద్దు చేశామని గుర్తు చేశారు. చెత్త పన్ను పేరుతో ఐదు సంవత్సరాల్లో వైసిపి ప్రభుత్వం ప్రజలను దోపిడీ చేసిందన్నారు. అవినీతి గలవాటుపడ్డ వైసిపి నాయకులు కక్కృతితో చెత్త పన్ను రద్దు చేసిన అక్రమ మార్గంలో వసూలు చేయించారని మీ అవినీతిపై జెసి స్థాయి అధికారితో విచారణ చేయించడం ద్వారా ఎలాంటి ఒత్తిడిలకు తలొగ్గే పరిస్థితి ఉండదని చెప్పారు. ఐదు సంవత్సరాలలో ఎంత అవినీతికి పాల్పడ్డారో విచారణలో తేలుతుందని, అవినీతి చేసిన వారే అవినీతిపై మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని ఎద్దేవ చేశారు. అధికారులు అవినీతికి పాల్పడి ఉంటే చట్టపరమైన చర్యలతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు సుబ్బారెడ్డి, సూర్యనారాయణ, జఫ్ఫుల్ల, బాలకృష్ణారెడ్డి, పాల కొండ దేవస్థానం చైర్మన్ రెడ్డి యాదవ్, 35వ డివిజన్ ఇంచార్జి మన్సూర్ అలీ ఖాన్, టిడిపి నాయకులు జిలాని బాషా, శివారెడ్డి, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలపై వెంకన్న ఆశీస్సులు వుండాలి

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలపై వెంకన్న ఆశీస్సులు సదా వుండాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆకాంక్షించారు. గురువారం ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించ ుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలం దరికీ మంచి జరగాలని, ప్రొద్దు టూరు నియో జకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరి మీద ఉండాలని కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమలేశుని వేడుకున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సి.ఎం. సురేష్ నాయుడు, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, నంద్యాల హరినాథ్ రెడ్డి, తలారి పుల్లయ్య, సుధాకర్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఈశ్వరీదేవి మఠంకు రూ.10 విరాళం

## టిడిపి యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి



**బ్రహ్మంగారి మఠం మేజర్‌న్యూస్ :** జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మనవరాలైన మహా శక్తి స్వరూపిణి అయినశ్రీ జగన్మాత ఈశ్వరీదేవి అమ్మవారి మఠం ఆలయ నిర్మాణానికి మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సమక్షంలో శ్రీఈశ్వరీదేవి ఆలయ మఠాధిపతి శ్రీవీరశివకు మారస్వాములవారికి మరియు కార్య నిర్వాహక అధికారి బి.వీ. జగన్ మోహన్ రెడ్డి డి.అగ్రహారం గ్రామ వాస్తవ్యులు టీడీపీ మండల యువనాయకులు కానాల మల్లి కార్జున రెడ్డి మరియు వారి ధర్మ పత్ని శ్రీమతి మాధవీ రెడ్డి ల చేతుల మీదుగా పది లక్షల రూపాయల భారీ విరాళాన్ని అందజేశారు,ఈ సందర్భంగా ఆలయ మఠాధిపతులు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను మరియు టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి వారి సతీమణి కానాల మాధవీ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు నాగయ్య, లగసాని గంగరాజు,మస్తాన్,గుజ్జు రామాంజనేయులు,పుట్టాల శివ యాదవ్, యర్ర నాగు ఓబయ్య,నాగిపోగు మధు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గృహ ప్రవేశ కార్యక్రమంలో సర్పంచ్



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక పుల్లయ్యతోట నగేష్ గృహ ప్రవేశ కార్యక్రమంలో వేంపల్లె సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు. గురువారం వేంపల్లెకి చెందిన నగేష్ నూతన స్వగృహంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొన్నారు. వైఎస్ఆర్సీపి నాయకులు కసిరెడ్డి ఆదినారాయణ రెడ్డి, దివాకర్ రెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు "స్మార్ట్" దోపిడీ "మీటర్లు"

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ సారధి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కరెంటు చార్జీలు పెంచబోమని ఒకవైపు ప్రకటన చేస్తూ, మరోవైపు నిర్బంధంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తూ పరోక్షంగా ప్రజలను దోపిడీకి గురి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శించారు. కడపలోని తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు స్మార్ట్ కానీ, దోపిడీ మీటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సుమారు రెండు కోట్ల మేర స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ల ద్వారా యూనిట్ ధర రెండు రూపాయల పది పైసల నుంచి ఏడు రూపాయల వరకు పెరగనున్నట్లు విమర్శించారు. ఈ ఆర్థిక భారం ప్రజల నెత్తిన వేయడం దారుణమన్నారు. గత వైసిపి ప్రభుత్వం కరెంటు చార్జీల రూపంలో 32 వేల కోట్ల రూపాయలు అదనంగా ముక్కు పిండి వసూలు చేసిందని ఆరోపించారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం 72 వేల కోట్ల రూపాయలు ఈ స్మార్ట్ మీటర్ల ద్వారా దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. ఇప్పటికే కడప నగరంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బలవంతంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నారని, ఇది ఎంతవరకు సమంజసమ ని ప్రశ్నించారు.ంస్మార్ట్ మీటర్ల ద్వారా ఏడు రూపాయలు ఒక యూనిట్ ధర ప్రజలు చెల్లాన్ చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ దోపిడీకి ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ఈ నిలువు దోపిడీ నీ అరికడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత అధికారుల మనలను పొందేలా సేవలందించిన వారికి కృతజ్ఞతలు

### అన్నపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారిగా ఉన్నతాధికారులు మన్ననలు పొందేలా సేవలు అందించేందుకు తమవంతుగా సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా కడపలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 సంవత్సరాలపాటు పట్టు పరిశ్రమశాఖ లో సేవలు అందించానని తెలిపారు. తన ఉద్యోగ జీవితంలో రైతులకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. పట్టు పరిశ్రమకు సంబంధించి ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తూ పట్టు సాగు చేపట్టిన వారిని ప్రోత్సహించడం ఉద్యోగ జీవితంలో సంతృప్తి ఇచ్చిందన్నారు. జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారిగా తాను అన్ని విధాల తోడ్పాటు అందించిన కార్యాలయ అధికారులు, సిబ్బంది, పట్టు రైతులకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులు మాట్లాడుతూ శ్రీనివాసులురెడ్డి శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఐష్టశ్వర్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టుపరిశ్రమశాఖ అధికారులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోయడానికి మేమున్నామంటున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని తాళ్ళమాపురం గ్రామానికి చెందిన తాడిపత్రి శ్రీను అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబహన, కృపా ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు రమేష్, ప్రసన్న కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ ప్రారంభించిన వైయస్ మధు- వైకాపా నాయకులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందులలో కడప రోడ్డు నరసారెడ్డి, వైయస్ భాస్కర్ రెడ్డి పెట్రోల్ బంక్ సమీపాన వసుంధర ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ గురువారం వైసిపి తొండూరు మండల ఇంచార్జి వైయస్ మధుసూదన్ రెడ్డి వైసిపి నాయకుల చేతుల మీదుగా ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముందుగా ఎగ్జిబిషన్ ఓనర్ మల్లికార్జున ఎగ్జిబిషన్ సిబ్బందితో కలిసి వైయస్ మధుసూదన్ రెడ్డికి ఘన స్వాగతం పలికి దుశాల్వాతో సత్కరించి బాణా సంచలతో స్వాగతం పలికారు. వాటిలో భాగంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ చేతుల మీదుగా పెద్ద జాయింట్ వీలు ఉయ్యాల ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓ.రసూల్ చేతుల మీదుగా డ్రాగన్ ట్రైన్ ప్రారంభోత్సవం జరిగింది. పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర చేతుల మీదుగా బ్రేక్ డాన్స్ ఉయ్యాల ప్రారంభోత్సవం జరిగింది మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్ చేతుల మీదుగా టైటానిక్ కొలంబస్ ప్రారంభోత్సవం జరిగినది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎగ్జిబిషన్ వచ్చు ప్రజలకు పిల్లలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు పాటించి, ఎగ్జిబిషన్ జరిపినన్ని రోజులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎగ్జిబిషన్ సిబ్బంది ప్రత్యేక తర్వాత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లాహ్ వైసిపి పట్టణ మైనార్టీ అధ్యక్షులు షబ్బీర్ కౌన్సిలర్లు పురుషోత్తం ఖాదర్ కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళి ఎగ్జిబిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పందులు కుక్కల బెడదతో ఇబ్బందులు

### వాపోతున్న ఆ ప్రాంతవాసులు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులి వెందుల మున్సిపాలిటీ పరిధిలోని గోపి విహార వీధి నుండి అటుగా బీసీ హాస్టల్ దగ్గర ఉన్న చర్చి సమీపంలో నగరగుట్ట ప్రాంతంలో పందులు కుక్కల బెడదతో ప్రజలు పిల్లలు పలు ఇబ్బం దులకు గురి కావడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత వాసులు మాట్లాడుతూ గత కొద్ది రోజు లుగా కుక్కలతోనూ పందులతోనూ దుర్వా సన, మరియు చిన్నపిల్లలను కుక్కలు కలవడం అనారోగ్య పాలు కావడం తదితర ప్రమాదాలకు గురి కావడం జరుగు తోందని సంబంధిత మున్సిపాలిటీ అధికారులు వీటిపై దృష్టి పెట్టి ప్రజలకు చిన్న పిల్లలకు కలుగుతున్న టువంటి నష్టాలు ఇబ్బందుల నుండి సంబంధిత అధి కారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు వాపోయారు.

## ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు గడువు పెంపు

### హజ్ యాత్రకు పొడిగించిన గడువును యాత్రికులు సద్వినియోగం చేసుకోండి..

### రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ భాషా



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆగస్టు 7వ తేదీ వరకు హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇక హజ్ యాత్రకు వెళ్లాలనుకునేవారు విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్‌కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయాన్ని అందజేస్తుందని గుర్తు చేశారు. ముస్లిం, మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తెలిపారు.

# అమరుడు అరుళయ్య

### అరుళయ్య సేవలు ఎప్పటికి పదిలమే.

### మడగలం ప్రసాద్.శాంతి సేవ సొసైటీ



**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** అరుళయ్య అమరుడని, ఆయనకు, ఆయన చేసిన సేవలకు మరణమే లేదని, భవిష్యత్ తరాల వారికి అరుళయ్య ఎంతో స్ఫూర్తిదాయకమని, శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ అన్నారు.అరుళయ్య 22వ వర్ధంతిని పురస్కరించుకొని శాంతి సేవా సొసైటీ పిలుపులో భాగంగా కడప నగరం లోని ఇందిరానగర్, మేరీ నగర్, నిరంజన్ నగర్ లలో అరుళయ్య చిత్రపటానికి క్యాండిల్స్ వెలుగులతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ,కడప జిల్లా కతోలిక మొదటి బిషప్ గా బాధ్యతలు చేపట్టిన తరుణం నుంచి కరువు ప్రాంతమైన కడప రాయలసీమ జిల్లాలలోని ప్రజల సమస్యలను తెలుసుకున్న ఆయన వారికి వారిని పేదరిక నిర్మూలన నుంచి లేవనెత్తడం కోసం విదేశాల నుంచి ఆర్థిక సహాయాన్ని, విద్య వైద్యం కూడు గూడు తొ పాటు కుటుంబ పోషణకు అవసరమైన గోధుమలు, నూనె, బట్టలు, ఉపాధి,తదితర సేవలను ఎన్నో చేశారాని, రాయలసీమ నలుమూలల ఉన్న పేద ప్రజలకు అవి ఎంతగానో ఉపయోగ పడ్డాయని, దాని ద్వారా వారి కుటుంబాలు ఉన్నత స్థితికి చేరుటకు బాటలు అరుళయ్య వేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.క్రైస్తవ్యానికి అరుళయ్య నిలువెత్తు రూపమని, ఆధ్యాత్మిక బోధన కంటే సామాజిక సేవా కార్యక్రమాలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చారని, దాని ద్వారా ఆయన సేవలు రాష్ట్ర నలుమూలలకు విస్తరించాలని, అలాంటి మహనీయుని స్మరించుకోవడం భావితరాల ప్రజలకు పరిచయం చేయడం మనందరి బాధ్యత అన్నారు.